క్లుప్తంగా

ప్రభుత్వ ఉపాధ్యాయుడికి డాక్టరేట్



హాలియా : అనుముల మండలంలోని హజారిగూడెం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మేకల వెంకట్‌రెడ్డి డాక్టరేట్ పొందారు. ఓయూ ప్రొఫెసర్ బ్రహ్మానందం పర్యవేక్షణలో 'తెలంగాణ పట్టణాల్లోని పేదరిక నిర్మూలన కార్యక్రమాలు' అనే అంశంపై ఆయన పరిశోధన చేశారు. దీనికి ఉస్మానియా యూనివర్సిటీ రాజనీతి శాస్త్రంలో డాక్టరేట్ ప్రకటించిందని మేకల వెంకట్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనకుగాను మలిదశ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా కీలక పాత్ర పోషించాడు. వెంకట్‌రెడ్డి ప్రస్తుతం చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ టీచర్‌గా పని చేస్తున్నాడు. తన పరిశోధనకు సహకరించిన అధ్యాపకులకు వెంకట్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. డాక్టరేట్ పొందిన వెంకట్‌రెడ్డిని హజారిగూడెం గ్రామ ప్రజలు, మిత్రులు అభినందించారు.

కొండమల్లేపల్లి సీఐగా నవీన్‌కుమార్



కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి సీఐగా నవీన్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షించేందుకు ప్రజలు, అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. గతంలో నాంపల్లి సీఐగా పని చేసిన నవీన్‌కుమార్ అక్కడి నుంచి మల్టీజోన్ ఐజీ ఆఫీస్‌కు వెళ్లారు. తాజాగా కొండమల్లేపల్లి సీఐగా బదిలీపై ఇక్కడికి వచ్చారు.

'ఓపెన్'లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహిస్తున్న ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కో ఆర్డినేటర్ కె.శ్రీనివాస్ గురువారం తెలిపారు. జూలై 15వ తేదీ వరకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇంటర్‌లో హెచ్‌ఈసీ, సీఈసీ గ్రూపులు ఉన్నట్లు తెలిపారు. వివిధ కారణాలతో చదువును మధ్యలో ఆపిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు అసిస్టెంట్ కో–ఆర్డినేటర్ జార్జ్ 6300016466 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వీడాలి

మిర్యాలగూడ అర్బన్ : విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వీడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ యాద్గార్‌పల్లి నుంచి తడకమళ్లకు వెళ్లే రోడ్డులో శుభోదయ ఫంక్షన్ హాల్ వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ 11కేవీ వైర్లు తెగి రోడ్డుపై పడటంతో స్థానికులు విద్యుత్ అధికారులకు సమాచారం అందించారని విద్యుత్ సరఫరా నిలిపివేసిన అధికారులు తెగిపోయిన తీగను కలపకుండా నిర్లక్ష్యంగా వదిలివేశారన్నారు. ఈ విషయాన్ని డివిజనల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఉదయం తెల్లవారుజామున తెగిన విద్యుత్ వైర్లు సాయంత్రం ఐదు గంటల వరకు కూడా కనెక్షన్ ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీని అరికట్టాలి

మిర్యాలగూడ : పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎంఈఓ కార్యాలయాన్ని బీసీ సంఘం నాయకులు ముట్టడించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, నరేష్, సాంబయ్య, ఉపేందర్, రమేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతిలేని పాఠశాలలను సీజ్ చేయాలని వినతి

మిర్యాలగూడ అర్బన్ : అనుమతి లేని పాఠశాలలను సీజ్ చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు ముడావత్ జగన్ నాయక్ అన్నారు. ఈ మేరకు గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారికి ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పాల్గొన్నారు.

జగన్నాథ రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

దేవరకొండ : చింతపల్లి మండల కేంద్రంలో సాయి సన్నిధి ఆధ్వర్యంలో జూలై 2న నిర్వహించే జగన్నాథ రథయాత్ర ప్రచార పోస్టర్‌ను ఆ ఆలయ చైర్మన్ మంచికంటి ధనుంజయ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధనుంజయ మాట్లాడారు. యాత్ర మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ రాజా రాజేశ్వరా స్వామి దేవాలయం నుంచి సాయి సన్నిధి దేవాలయం వరకు కొనసాగుతుందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వెంకటయ్య, పూరె కృష్ణయ్య, చెనమోని రాములు, గోవింద్ యాదగిరి, బొల్సని సత్యనారాయణ, మన్మధ చారి, తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంత.. మేలు కొండంత

- భూగర్భ జలాల పెంపునకు దోహదం
- ఉపాధిహామీ పథకం కింద నిర్మాణానికి అవకాశం
- అవగాహన కల్పిస్తున్న అధికారులు

దేవరకొండ : సకాలంలో వర్షాలు కురవకపోవడం, దీనికి తోడు వేసవిలో భానుడి ప్రతాపానికి భూగర్భ జలాలు అడుగంటిపోయి బావులు, కుంటలు, రక్షిత మంచినీటి పథకాలు, చేతిపంపులు, బోరుబావుల్లో నీరు లేకుండా ఇంకి పోతున్నాయి. భూగర్భ జలాలు పెంపొందించేందుకు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతలు నిర్మించుకునేందుకు ప్రభుత్వ ఆర్థిక సాయం అందిస్తుంది. ఇంటి పరిసరాల్లో ఇంకుడు గుంత నిర్మించుకుంటే రూ.6వేలు, గ్రామాల్లోని బోరు బావుల వద్ద నిర్మించుకుంటే రూ.12వేల వరకు ప్రభుత్వం చెల్లిస్తుంది. రానున్న రోజుల్లో భూగర్భజలాలు పడిపోయి నీటి కొరత ఏర్పడే పరిస్థితుల నుంచి బయటపడేందుకు ముందస్తుగా ప్రభుత్వం ఇంకుడు గుంతల నిర్మాణానికి ముందుకు వచ్చింది. గ్రామాల్లో ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరగడంతో పాటు వర్షపు నీరు సైతం వృథా కాకుండా ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు.



ఇంకుడు గుంతలపై ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

నిర్మాణం ఇలా..

గ్రామాలు, పట్టణాల్లో ఇంకుడు గుంతల ఆవశ్యకతను వివరిస్తూ ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టడమే కాకుండా ఇంటి నుంచి వచ్చే మురుగునీరు సైతం ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా భూమిలోకి వెళ్లేలా చేయొచ్చని అధికారులు చెబుతున్నారు. ఇళ్ల వద్ద ఇంకుడు గుంత నిర్మాణానికి పొడవు 1.2మీటర్లు, వెడల్పు 1.2మీటర్లు, లోతు 1.8 మీటర్లు ఉండేలా చూసుకోవాలి.అదే విధంగా గ్రామాల్లో బోర్ల వద్ద పొడవు, వెడల్పు, లోతు 2మీటర్ల చొప్పున ఉండేలా నిర్మించుకోవాలి. కాగా ఇప్పటికే మండల పరిధిలో ఇంకుడు గుంతల నిర్మాణాలు వేగవంతం చేసినట్లు సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



వ్యక్తిగత, సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రభుత్వం ఈజీఎస్ ద్వారా డబ్బులు అందజేస్తుంది. గ్రామాల్లో ఇంటింటా ఇంకుడు గుంత నిర్మించుకోవాలి. భూగర్భ జలాల పెంపుతో పాటు వర్షపు నీటిని వృథా కాకుండా ఇంకుడు గుంతల ద్వారా అరికట్టవచ్చు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– రామచంద్రం, ఏపీఓ, దేవరకొండ

దరఖాస్తు విధానం ఇలా..

ఇళ్ల వద్ద ఇంకుడు గుంత నిర్మాణం చేసుకోవాలంటే ఉపాధి హామీ జాబ్‌కార్డు ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. పంచాయతీ తీర్మానాన్ని ఈజీఎస్ కార్యాలయంలో అందించాలి. అనంతరం ఇంకుడు గుంత నిర్మించే స్థలాన్ని అధికారులు పరిశీలిస్తారు. నిర్మాణం పూర్తయ్యాక బ్యాంకు ఖాతాలో నగదు జమ అవుతుంది. గ్రామాల్లో నిర్మించే పబ్లిక్ ఇంకుడు గుంతల నిర్మాణాల కోసం పంచాయతీ తీర్మాణం అవసరం ఉంటుంది. ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టి నీటి వృథాను అరికట్టాలని అధికారులు కోరుతున్నారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్

- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా : పథకాలను తుంగలో తొక్కి ప్రజా సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తుందని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం హాలియా పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 నెలల కాలంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింట విఫలం చెందిందన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి పాలన చూసి గ్రామాల్లో రచ్చబండల వద్ద రైతులు, ప్రజలు నవ్వుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం రైతు భరోసా సంబురాలు నిర్వహించడం హాస్యాస్పదమని, సంబురాలు ఎందుకు నిర్వహిస్తుందో ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. మూడు కార్ల నుంచి రైతు భరోసా నిధులను రైతుల ఖాతాలో వేయకుండా రైతులను మోసం చేసినందుకా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, జటావత్ రవినాయక్, పట్టణ అధ్యక్షుడు వడ్డె సతీష్‌రెడ్డి, నాయకులు గుండెబోయిన వెంకటేశ్వర్లు, జవాజి వెంకటేశ్వర్లు, నల్లగొండ సుధాకర్, మాజీ మండల అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ డెరెక్టర్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, అనుముల శ్యాసుందర్‌రెడ్డి, సురభి రాంబాబు, పొదిల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

దాతల సహకారం అభినందనీయం



పెద్దవూర : విద్యార్థులకు టై, బెల్టులను పంపిణీ చేస్తున్న ఎంఈఓ రాములు

పెద్దవూర : మారుమూల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు, స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహకారం అభినందనీయమని మండల విద్యాధికారి తరి రాములు అన్నారు. గురువారం మండలంలోని ఏనేమీదిగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాతల సహకారంతో అందించిన టై, బెల్టులు, ఐడీ కార్డులు, నోట్‌బుక్స్, పరీక్షా ప్యాడ్లు, పెన్నులను విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపి నాణ్యమైన విద్యను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం సుదర్శన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థులకు అండగా వీవీఆర్ ఫౌండేషన్

దేవరకొండ : నిరుపేద విద్యార్థులకు వీవీఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని ఫౌండేషన్ చైర్మన్ వరికుప్పల వెంకట్ రాములు అన్నారు. చింతపల్లి మండల పరిధిలో కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థినులకు యూనిఫామ్స్, షూస్ కొనుగోలు నిమిత్తం రూ.6వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరు పేదవిద్యార్థులకు అండగా వీవీఆర్ ఫౌండేషన్ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని గిరిజన బాలుర హాస్టల్‌లో గురువారం టీఎస్‌జీఓ రాష్ట్ర కోశాధికారి, స్థానిక వార్డెన్ బైరబోయిన లక్ష్మణ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా వసతులు కల్పిస్తున్నందున ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టుదలతో చదివి మంచి మార్కులను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలని వినతి



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న హాస్టల్ వార్డెన్లు

మిర్యాలగూడ టౌన్ : అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని బాలుర, బాలికల హాస్టళ్లలో సమస్యలను పరిష్కరించడంతో పాటు అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వార్డెన్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సాధ్యమైనంత వరకు సమస్యలు పరిష్కరించేంత వరకు తన వంతు కృషి చేస్తానన్నారు. హాస్టళ్లలల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ పకడ్బందీగా అమలు చేయాలని వార్డెన్లు ఎమ్మెల్యేకు సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వార్డెన్లు లక్ష్మణ్, నరేష్, సంధ్యారాణి తదితరులున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదలకు వరం



హాలియా : వీర్లగడ్డతండాలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు



నిడమనూరు : ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్మన్ సత్యం

హాలియా : ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల పాలిట వరమని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్ అన్నారు. మండలంలోని వీర్లగడ్డతండాలో సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి వారు భూమిపూజ చేసి ప్రొసీడింగ్ కాపీలు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యడవెల్లి నరేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు బానుచందర్‌రెడ్డి, నాయకులు పోషం శ్రీనివాస్ గౌడ్, నకిరేకంటి సైదులు మాదిగ, బాలు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగేంద్ర నాయక్, రాములు నాయక్, లక్ష్మి, రవి నాయక్, మంగ్య, ఉన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

నిడమనూరు : అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. గురువారం మండలంలోని శాఖాపురం, ముకుందాపురం, ఇండ్లకోటయ్యగూడెం గ్రామాల్లో ఇందిరమ్మ ఇంటి పనులను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముంగి శివమారయ్య, కొండా శ్రీనివాస్ రెడ్డి, చేకూరి వంశీ, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మోసాల శ్రీను, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి : ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపనలో పాల్గొన్న మాజీ ఎంపీపీ, నాయకులు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన

కొండమల్లేపల్లి : మండలంలోని కొల్ముంతలపహాడ్‌లో గురువారం లబ్ధిదారులు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు వరమని, అర్హులు నిర్ణీత వ్యవధిలోగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అ ధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



మిర్యాలగూడ : ఇందిరమ్మ కాలనీలో తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఈఓ బాలు

మిర్యాలగూడ : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ బాలాజీనాయక్ అన్నారు. గురువారం ఆయన చింతపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించడంతోపాటు ఇందిరమ్మ కాలనీలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య అందిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించి ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

దేవరకొండ : ప్రభుత్వ బడులను ఆదర్శంగా తీర్చిదిద్దే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీఓ సుజాత అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యలయంలో ఎంపీడీఓ సుజాత ఆధ్వర్యంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, మోడల్ స్కూల్, కేజీబీవీ, ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులకు ప్రతి పాఠశాలలో ఇంకుడు గుంతలు, మొక్కలు నాటడం పాఠశాలల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ బడులకు ఈ విద్యా సంవత్సరంలో టాయిలెట్స్ పరిశుభ్రతకు, పాఠశాల ప్రాంగణ పరిశుభ్రత, మొక్కలకు నీరు పోసే పనులకు సరిపడా గ్రాంట్‌ను ప్రభుత్వం కేటాయిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు సంఖ్య ఆధారంగా నిధులు కేటాయింపు ఉంటుందన్నారు. పాఠశాలలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నీరుడు అంజయ్య, ఏపీఓ శౌరి రెడ్డి, చింతపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రమావత్ లక్ష్మి, వీటీ నగర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కృష్ణమ్మ, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం

మిర్యాలగూడ : పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పట్టణంలోని ప్రాఫిట్‌షూ కంపెనీ మేనేజర్ సుధాకర్ ఘనంగా శాలువాలతో ఘనంగా సన్మానించి బ్యాగ్‌లు, షూ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలునాయక్ మాట్లాడుతూ పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను సన్మానించిన ప్రాఫిట్ షూ కంపెనీ మేనేజర్‌ను ఆయన అభినందించారు. కంపెనీ చైర్మన్ బీఎస్.కోటేశ్వర్‌రావు ఆదేశాల మేరకు ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని చేపడ్తామని ప్రాఫిట్‌షూ మేనేజర్ సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాఫిట్ షూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులను సన్మానిస్తున్న కంపెనీ ప్రతినిధులు

మహిళలు చదవడం, రాయడం నేర్చుకోవాలి



స్త్రీనిధి కార్యాలయంలో ఉల్లాస్ శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈఓ

హాలియా : మహిళలు చదవడం రాయడం నేర్చుకోవడంపై దృష్టి సారించాలని ఎంఈఓ రమావత్ రవి నాయక్ అన్నారు. గురువారం త్రిపురారం మండల కేంద్రంలోని స్త్రీనిధి కార్యాలయంలో వీఓఏలకు నిర్వహించిన ఉల్లాస్ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళ సంఘాల్లోని ప్రతి మహిళ చదవడం, రాయడం, సంతకం చేయడం వంటివైనా నేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం ఏపీఎం అశోక్ కుమార్, త్రిపురారం జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు రవి కుమార్, సీసీలు దేవ్‌సింగ్, హేమా నాయక్, మురళి, రాందాస్, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసనగా జూలై 9న నిర్వహించనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ కోరారు. గురువారం వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యురాలికి ఆయన ఆశా కార్యకర్తలతో కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశాలు బొంగర్ల సుజాత, కేసాని జయమ్మ, మంగమ్మ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

క్లాత్ మర్చంట్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

మిర్యాలగూడ అర్బన్ : జూలై 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు మల్లు గౌతంరెడ్డి అన్నారు. గురువారం క్లాత్ మర్చంట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అసోషియేషన్ అధ్యక్షుడు నీలా మోహన్‌రావుకు కార్మికులు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి దేవయ్య, నాయకులు రఘుకుమార్, సుబ్బారావు, సైదులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత



మిర్యాలగూడ : వాడపల్లిలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

మిర్యాలగూడ : డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం భాగస్వాములు కావాలని దామరచర్ల ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డిలు అన్నారు. డ్రగ్స్ వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా గురువారం దామరచర్ల మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్, హెచ్‌ఎంలు బండా వెంకట్‌రెడ్డి, ఆర్ఐ ఠాగూర్ సురేంద్రసింగ్, ప్రత్యేక అధికారిని అరుణ, ఏపీఎం దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి సమాజ యువతను పట్టి పీడిస్తున్న డ్రగ్స్ భూతాన్ని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దీన సుజాత, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలో గురువారం పోలీస్ శాఖ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ముందుగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శేఖర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పూర్ణ, హరి, అంజి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులున్నారు.

మాడుగులపల్లి: యువత మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్ఐ కృష్ణయ్య అన్నారు. డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం అవగాహన వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నవోదయ పాఠశాల విద్యార్థులతో కలిసి యాంటీ డ్రగ్స్ అవర్నేస్ ర్యాలీ నిర్వహించి వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

పెద్దవూర: యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ భావి జీవితాలను సుసంపన్నం చేసుకోవాలని ఎస్ఐ వై.ప్రసాద్ అన్నారు. గురువారం యాంటీ డ్రగ్స్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశానుసారం మండల కేంద్రంలోని జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారిపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్ఐ వీరశేఖర్ అన్నారు. గురువారం యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వీక్‌లో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, ఉపాధ్యాయులు భాను, వినయ్‌కుమార్, అమృతయ్య, జార్జ్, వెంకటేశ్వర్లు, సరోజినిదేవి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

హాలియా : జాతీయ మాదకద్రవ్యల దురలవాట్లు అక్రమ రవాణ వ్యతిరేక దినం సందర్భంగా గురువారం మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రయోజనాలు వాటిని అరికట్టడంలో యువత యొక్క పాత్రపై పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు, ప్రజాప్రతినిధులతో కలిసి సాగర్ రోడ్డుపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం ఎస్ఐ నరేష్, ఎంఈఓ రమావత్ రవి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాల బారిన పడొద్దు

దేవరకొండ : నేటి యువత మత్తు పదార్థాల బారిన పడొద్దని దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి అన్నారు. గురువారం దేవరకొండ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గంజాయి, గుడుంబా, మత్తు పదార్థాల నిర్మూలనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీఐలు నర్సింహులు, శ్రీనివాస్, ఎస్ఐ నారాయణరెడ్డి, ఎంపీడీఓ డానియల్, ఎంఈఓ మాత్రు నాయక్, కొర్ర రాంసింగ్, తదితరులున్నారు.

దేవరకొండ : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం చింతపల్లి మండల పరిధిలోని మాల్ పట్టణ కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి, పలు పాఠశాలల , ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హాలియా : మాదక ద్రవ్యాలు లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సీఐ సతీష్‌రెడ్డి అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ గౌడ్, ఎస్ఐ సాయి ప్రశాంత్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్ యాదగిరి, అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ కాంతయ్య, ఎంఈఓ కృష్ణమూర్తి, ఎక్సైజ్ సీఐ కల్పన, ఎస్ఐ సంపత్, ప్రముఖ న్యాయవాది కట్టెబోయిన అనిల్‌కుమార్ పాల్గొన్నారు.



హాలియా : ప్రతిజ్ఞ చేస్తున్న పోలీసులు, ప్రజాప్రతనిధులు, నాయకులు



కొండమల్లేపల్లిలో..

కొండమల్లేపల్లి : మాదక ద్రవ్యాల నియంత్రణ దినోత్సవం సందర్భంగా గురువారం కొండమల్లేపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో చౌరస్తా వద్ద పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సీఐ రాజు, ఎస్ఐ అజ్మీర రమేష్, ట్రైనీ ఎస్ఐ చిరంజీవి, హెచ్‌ఎం నాగేశ్వర్‌రావునాయక్, ఉపాధ్యాయులు జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్, సైదానాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిడమనూరు : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం నిడమనూరులో ర్యాలీ నిర్వహించారు. యువత, విద్యార్థులతో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. నిడమనూరు ప్రధాన రహదారిపై విద్యార్థులు, యువత ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఉప్పు సరేష్, తహసీల్దార్ జంగాల కృష్ణయ్య, ఎంఈఓ లావురి వెంకన్న, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, నాయకులు పాల్గొన్నారు.

గుర్రంపోడు : మండలకేంద్రంలో మాదకద్రవ్య రహిత జిల్లా లక్ష్యంగా పోలీసు శాఖ చేపట్టిన మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పసుపులేటి మధు, మండల విద్యాధికారి నోముల యాదగిరి, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సంధ్యారాణి, ప్రిన్సిపాల్ రాగిణి, విద్యార్థులు పాల్గొన్నారు.



మాడుగులపల్లి : విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్ఐ కృష్ణయ్య



పెద్దవూరలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



గుర్రంపోడులో..